Reg. No. M. 3152.

25-3-49 శుక్రవారము

# ★ రక్షణ పేరుతో ఆధిపత్యం ★

ESTD 1930

# జమీన్‌రైతు

2 అణా 'THE ZAMINRYOT' An Andhra National Kisan Weekly, Nellore.

| సంపుటి 20 | సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు | సంచిక 12 |
|---|---|---|



ఢిల్లీ ప్రవాస ఆంధ్ర సాహిత్య సమ్మేళనంలో ఆంధ్రరాష్ట్రాన్ని గూర్చి శ్రీ లంక సుందరంగారుపన్యసిస్తున్నారు.

ప్రపంచం రోజురోజుకు రెండు విభిన్న కూటములుగా తీర్చబడుతున్నది. ఉత్తర అట్లాంటిక్ సంధి కేయుతో రష్యా వ్యతిరేకశక్తుల అమెరికా సంఘటితపరుస్తే, రష్యా తన ఆధిపత్యంక్రిందవున్న రాజ్యాలలో ఒకకూటమును ఏర్పాటుచేసి, దాని పూర్తి పెత్తనం విదేశాంగశాఖనుండి తొలగింపబడ్డ మొలటావ్‌కు ఒప్పచెప్తున్నది. అమెరికాచేత తయారుచేయబడ్డ యీప్రణాళికకు అమెరికా - బ్రిటన్ - ఫ్రాన్సు - బెల్జియం - కెనడా - లగ్జెంబర్గు - హాలెండు దేశాలు అంగీకారం తెల్పి వట్టి! అందుపై ఏప్రెలు మొదటివారంలో సంతకాలు వాషింగ్టన్‌లో జరుగుతాయట. ఇటలీ - పోర్చుగల్, ఆస్ట్రియాలాంటి దేశాలుగూడా యిందులో చొచ్చుకొనుటకు ప్రయత్నిస్తున్నవి. ఇట లీలో యిందుకు వ్యతిరేకంగా పెద్దపెట్టున వుద్యమంగూడా కొనసాగుతున్నది.

అట్లాంటిక్ రక్షణవ్యూహానికి అమెరికా అధ్యక్ష్యం వహిస్తే, కామన్వెల్తుదేశాలపై కొత్తగాపోషించ తలపెట్టనున్న బ్రిటన్, పసిఫిక్ రక్షణ, హిందూమహాసముద్ర రక్షణపేరుతో, అట్లాంటిక్ కూటమిలాగానే, ఒకకూటమిని సృష్టించ ప్రయత్నిస్తున్నది. ఈ ప్రయత్నానికే బ్రిటిషుప్రధాని దూతలుగా, పలుగురు బ్రిటిషుమంత్రులు అన్ని కామన్వెల్తు రాజ్యాలలో మంతనాలు సాగిస్తున్నారు. పాకిస్తాన్, యిండియా, సిలోన్‌లకు గార్డన్ వాకర్ వచ్చియున్నాడు. అయితే క్షణాలమీద యింత ప్రయత్నం ఎందుకుజరగవలసివచ్చిందనేదే ప్రశ్న.

చైనా కమ్యూనిస్టులకు ఎరైపోయింది. బర్మాలో కరేనుల సహాయంతో కమ్యూనిస్టులు తమ రాజకీయ ప్రయోజనాలను సాధించుకో బోతున్నారు. ఇండోనీషియాలో కమ్యూనిస్టు విప్లవం తలెత్తింది. మలయా, యిండోచైనాలలో యీ శక్తులు ప్రజ్వరిల్లుతున్నవి. ఇన్ని దేశాలలో కమ్యూనిస్టులు విప్లవాలుచెలరేపి విజయాలు సాధిస్తున్నారంటే, అది పరోక్షంగానైనా, యీదేశాలన్నిటిని రష్యా ఆధిపత్యంక్రిందకు తీసుకపోవడమేనని ఆంగ్లో, అమెరికన్ అధిపతులు అభిప్రాయపడ్డారు. అందువల్లే యింతశీఘ్రంగటవి, యీ సమష్టిరక్షణ సన్నాహాలకు పూనుకోడం జరుగుతున్నది.

అయితే, యీవిధంగా, ప్రపంచాన్ని రక్షణపేరుతో రెండు విభిన్నవర్గాలుగా కట్టివేసి, ఆధిపత్యం సంపాదించి కారణందొరికితే పోట్లాటకు సిద్ధపడుతున్న యీ తరుణంలో భారతదేశ వైఖరియేమి? కామన్వెల్తుతో యీ నాటివరకు సంబంధంగల యిండియా, బ్రిటన్ ఏర్పాటుచేసే యీకూటముల కేదిలోనైనా చేరుతుందా? అనే ఆందోళన ఎక్కువగావుంది. కాని మన ప్రధాని విర్వచించిన విదేశాంగనీతి ప్రకారం, ఏ అగ్రరాజ్యకూటమిలో చేరడం ఇండియా అభిమతంగాదు. పరస్పర వైషమ్యాలతో కుతకుతలాడుతున్న ప్రపంచానికి శాంతి, సౌహార్ద్ర సందేశాలందచెయ్యడమే భారతదేశం చెయ్యదగ్గ పని. కాని ఆసియారాజ్యాలలో కమ్యూనిజాన్ని దుర్కొనుటకు తగిన శక్తిసామర్థ్యంగలదేశం ఒక్క భారతదేశమేనని బ్రిటన్ అభిప్రాయం. అందువల్ల, దానిని ఎలాటిపరిస్థితులలో విడవకుండా, సర్వస్వతంత్రదేశంగా ప్రకటించుకొన్నాసరే, యీకూటమిలో వుండుటకు అవకాశంకల్పించ సర్వప్రయత్నాలు చేస్తున్నారు. ఈవిషయాలన్నీ ఏప్రెల్ 23 తేది లండన్‌లో జరుగబోతున్న కామన్వెల్తు రాజ్యాల సమావేశంలో తేలిపోగలదు. ఆసమావేశానికి నెహ్రూ హాజరుగాబోతున్నాడు. ఏవిధానమువలంభించ

స్థాపించలేదు. దాని నాయకులకు స్వేచ్ఛ కలిగించలేదు. ఇవి అమలు జరుపబడకుండా యిక సంభాషణలెందుకు? ఒకసారి రిపబ్లిక్ సర్వస్వతంత్రప్రతిపత్తినిగుర్తించి సప్పుడు, తిరుగాదానిని సంకుచితపరచాలనే డచ్ పన్నాగానికి భద్రతాసంఘం తలొగ్గడం హాస్యాస్పదం.

అసలు నెదర్లాండ్సు ప్రభుత్వానికి రాజ్యప్రదానం చెయ్యాలనే అభిప్రాయమే వున్నయెడల వారి ద్రోహబుద్ధికి నిదర్శనాలు.

అందువల్ల భద్రతాసంఘం, ముందురిపబ్లిక్ ప్రభుత్వాన్ని పునః ప్రతిష్ఠింపజేసి, ఆతర్వాత శాశ్వత పరిష్కారానికి ఏదైనా విధానాల నవలంభించడం వుత్తమంగా వుంటుంది. లేకపోతే సోదర దేశరక్షణ బాధ్యతను గుర్తెరిగిన 19 ఆసియా రాజ్యాలు దాని రక్షణకు పూనుకోక తప్పదు. ఆపరిస్థితి ఏర్పడ్డప్పుడు భద్రతాసంఘ అవసరమే తీరిపోతుంది.

> **భూలోక సంచారం**
>
> ● రెండు విభిన్న కూటములు
>
> ● చైనాలో శాంతి సాధ్యమా?
>
> ● ఇండోనీషియా సమస్య
>
> ● బర్మా విప్లవ గమనం

కలదో నిరీక్షించవలసివుంది. ఇప్పటికే అట్లాంటిక్ ప్రణాళికలో బ్రిటన్‌చేరుటకు యిండియా తనసమ్మతిని నిలియజేసిందని ప్రచారములో మన్నది. ఏలాటిపరిస్థితులలోగూడా యిండియా యిలాటికూటాల్లో తలదూర్చింపలేరని, దూర్చింపదని, దూర్చింపగూడదని మనం కోరవలసివుంది.

ట్టయితే, భద్రతాసంఘ తీర్మానాన్ని వ్యతిరేకించి కాలయాపన చెయ్యాల్సిన అవసరం ఏమి వచ్చింది? గొరిల్లాల నాశనంచెయ్యడంపేరుతో, రిపబ్లికన్ల రాజధాని జోగ్జకార్తా తిరుగా పనికిరాకుండా నేలమట్టం చెయ్యడమెందుకు?

## ఇండోనీషియా

ఇండోనీషియాప్రశ్న భద్రతాసంఘంలో తేలకుండావుంది. బటేవియాలో ప్రాథమిక విషయాలపై సంభాషణలు జరగాలన్న కెనడా, చైనా ప్రతిపాదనలను అన్ని దేశాలు వ్యతిరేకిస్తున్నవి. భద్రతాసంఘ ఆదేశాలను అమలుపరచనందుకు ఎలాటి చర్యగైకొనకుండా, యితర విధానాల ఆలోచించడం న్యాయమైన పనని భద్రతాసంఘాన్ని హెచ్చరించినవి.

అసలు బటేవియాలో జరుగగల ప్రాథమిక సంభాషణలు ఏ ఏ సమస్యలపై జరుగగలవి? భద్రతాసంఘం ఆదేశించినట్లుగా డచ్ ప్రభుత్వం యిండోనీషియాలో రిపబ్లిక్ ప్రభుత్వం

## చైనా పరిస్థితి

హోయింగ్ చింగ్ కొత్తమంత్రివర్గాన్నేర్పరచాడు. అందరు శాంతికాములు. అందులో కోమింగ్‌టాంగ్ అభివృద్ధినిరోధకులకు స్థానమివ్వలేదు. విదేశాంగ వ్యవహారాలు మాస్కోలోవున్న చైనారాయబారి కివ్వడంతో, రష్యా మూలాన్ని ద్వారం తమకు లభించగలదని ప్రభుత్వవర్గాల ఆశ. కమ్యూనిస్టులతో సంభాషణలకు, రాజీ షరతుల తయారు చేస్తున్నారు.

కాని కమ్యూనిస్టుసేనలు యాంగ్సీనదిఒడ్డుకు చేరుకుంటిరి, ఏనిముషములోనైనా నాంకింగ్‌ను కబళించే ప్రయత్నంలోవున్నవి. చైనాప్రభుత్వసేనాని ప్రభుత్వంపై తిరుగుబాటుచేసి పోర్టులో రేవును స్వాధీనంచేసుకొన్నాడట.

కమ్యూనిస్టులకు యింత పరిస్థితులనుకూలించి, విజయపరంపరలు వెన్నంటుతున్న వుడు యింక రాజీలకు పూనుకొంటారా అనేది సందేహమే.

—కొనసాగింపు రేపటిలో.

## పృథ్వీఇన్షూరెన్సుకంపెనీ, లిమిటెడ్

హెడాఫీసు — మదరాసు.

★

మా పాలసీదారులందరు ప్రీమియములను బ్రాంచిఆఫీసులో గాని, నెల్లూరులోని ఆంధ్రబ్యాంకు (బ్రాంచి) నందుగాని చెల్లించవచ్చునని తెలుపుటకు సంతోషముగనున్నది—

491, కొత్తపేట, నెల్లూరు.

యన్. ఎ. చక్రవర్తి, బ్రాంచి మేనేజరు.

## నెల్లూరు ముచ్చట్లు

(3 వ పేజి తరువాయి)

అంతా శ్రీలేకాపుర బహుళంగా నటించారు. అవకాశాలే కల్పించిపోస్తారు. నిజంగా మహదూరుగా కూడా వుండిలేండి.!

* * *

కొత్త—కొత్త—కొత్త:- వరకలి ఆశాధీనంలోని కొత్త అంతర్గా వహారుచున్నట్లు మహోన్నతీకవాస్త్ర ఆర్. వి. కల్లిమూస్వామి వున్నాడా అని అడుగుతాం!

* * *

కావ్యపఠనం:-ఆంధ్రపత్రాభివతాభ్యంతరముఖ 21 తేది జక్కా వెంకటేశ్వరుని 'మాతృసందర్శన' కావ్యశ్రావ్యపఠనం జరిగింది హిందూ కేసరి పైడా సుబ్బరామయ్యగారి అధ్యక్షత. శర్మా కీ, దీపాల శాస్త్రిలు మున్నగు పెద్దలు ప్రశంసించిరి. సభ వారు వస్త్రతాంబూలాదులతో సన్మానించిరి. అధ్యక్షులేగారు కావ్యాధ్యక్షత్వంగూడా నాకే వచ్చునని పైడా కేసరి. ఇతి ప్రోత్సాహాధ్యాయః.

"చెట్టులు పుట్టలుల కవిత
చెప్పెదమంచు చిగిర్చ నర్తికా"

* * *

యువకవి ముదివర్తి కొండమాచారిగారి 'వీరమ నీకు' అనే కావ్యపఠనోత్సవం 31 తేది సా॥ పుర మందిరాన శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారి అధ్యక్షత క్రింద, కవికోకిల సాహిత్యపరిషత్తువారి యాజమాన్యాన జరుగును. కవికపన్మానంగూడ. తామెల్లరు విచ్చేయవలెను.

**సవరణ**

గతవారం జమీన్ రైతు మొదటి పేజీలోని స్వతంత్రి లాడ్జి వారి ప్రకటనలో బ్రాహ్మణ కాఫీ – భోజన హోటల్ అని చదువుకోవలెను.

—మేనేజరు- జమీన్ రైతు.

**నేషనల్ సేవింగ్సు వారమహోత్సవము**

నెల్లూరు పురమందిరమున 26—3—49 తేది సాయంకాలము 5—30 గంటలకు జరుగును. శ్రీ జిల్లాకలెక్టరు మలయప్పన్ బి.ఏ. గారు అధ్యక్షత వహింతురు.

శ్రీమతి కేసు శ్రీరంగము యం. ఏ., బి. టి. రెడ్డిగారు, దీపాలపిచ్చయ్య, పైడా సుబ్బరామయ్య శ్రేష్ఠిగారలు ఉపన్యసింతురు.

శ్రీమతి పద్మావతిదేవిగారు (సుప్రసిద్ధ హరికథా కాలక్షేప విఖ్యాతురాలు) గాన ప్రదర్శనము చేయుదురు. ఎల్లరు విచ్చేయ ప్రార్థితులు.

కె. నారాయణరావు, తహశీలుదారు.


నెల్లూరు జిల్లాకోర్టులో

O. P. 25 of 1949
Indian Sucession Act.
In the matter of the estate of Tummapudi Subbarayudu chetty —deceased)

తుమ్మపూడి సుబ్రహ్మణ్యం వగైరా — పిటిషనర్లు

లేటు తుమ్మపూడి సుబ్బరాయుడు శెట్టికి Vanguard Insurance Company, Madras. వారివల్ల చేరవలసిన యిన్సూరెన్సు పాలిసీ No. 5034 రు మొత్తం రు 2000—0—0 లకు పిటిషనర్లు తమ కువారసు సర్టిఫికేటు యిప్పించమని కోరియున్నారు, గాన ఆక్షేపణగలవారు తే 1—4—49 దిన కోర్టుకు హాజరై జవాబు చెప్పుకోవలయును-

(Sd) K V. Ramana Reddy
Petitioners advocate




నెల్లూరు
వినాయకలో
30-3-49
విడుదల

★

కె. ఆర్. రామస్వామి
టి. యస్. బాలయ్య
యం. వి. రాజమ్మ
వి. యన్. జానకి
యింకా యితరులు
నటించారు

★

కథ
సంభాషణ
సి. యన్. అన్నాదురై

దర్శకుడు
ఎ. ఎస్. ఎ. స్వామి

★ జూపిటర్ వారి వేలైకారి ★

పూర్ణా రిలీజు

## మైకాగనులు, మైకావేస్టు వేలం

★

### నెల్లూరు సబార్డినేటు జడ్జికోర్టు

అసలు 41/48

ఆదూరు రామసుబ్బమ్మ వగైరాలు — వాదులు

ఆదూరు సిద్దయ్య వగైరాలు — ప్రతివాదులు

నెల్లూరుజిల్లా రాపూరుతాలూకా తోగిపల్లి గ్రామములో వారి ప్రతివాదులకు హక్కుగల పెద్యాలుదాఖలా గనులు కౌలుకున్న – వేస్టుగుట్టలు విక్రయముకున్న 3—4—49 తేదిన ఉదయం 8 గంటలకు నెల్లూరు రాయజీవీధిలో రిసీవరుగారి ఇంటివద్ద బహిరంగ వేలము వేయబడును.

### — షరతులు —

★

(1) కవులు క్లుప్తకాలము 5 సంవత్సరములు.

(2) పాటపెట్టు ప్రతివారును ముందుగా రిసీవరుగారి వద్ద రు 100—0—0 లు ధరావత్తుకట్టి పాట పెట్టవలయును.

(3) పాట ఖాయపడిన వెంటనే పాట మొత్తము ప్రథమ సంవత్సరములో మొత్తము ½ వంతు కట్టి రసీదు పొందవలయును.

(4) మిగత ½ వంతు మొత్తము 15 రోజులలోగా రిసీవరువద్ద చెల్లించి Lessee ఖర్చులతోటి రిజిష్టరు కవులు ముచ్చెలికాలు వ్రాయించుకోవలయును.

(5) మిగత నాలుగు సంవత్సరములు, ప్రతి సంవత్సరము ప్రారంభమునకు ఒక నెల ముందు Lessee-lessor కు సంవత్సరము లీజు మొత్తము పూర్తిగా చెల్లించి క్రమమైన రసీదుపొంది గని పనులు జరుపుకోవలయును. అట్లు ఏ సంవత్సరముగాని క్రమముగా చెల్లించనియెడల Lessee కి ఏలాటినోటీసులేకనే Lessor, లీజురద్దుచేయుటకు అధికారం కలిగియుండవలయును

(6) లెస్సీగా పనులు వదులుకున్నతర్వాత 3 నెలలు వరకు తన సామాన్లు – సరుకులు వెళ్లవగయిరాలు తీసుకొనిపోవుటకు హక్కుగలదు.

(7) లీజుకాలము అయిదు సంవత్సరములలోగా యెప్పుడైనా సదరు గనులలో Lessee సరుకురాక నష్టమువేర్పడేఎడల సంవత్సరము ప్రారంభమునకు ఒక నెల ముందుగా Lessor కు Lessee నోటీసుయిచ్చి వదులుకొనుటకు అధికారము కలిగియుండవలెను.

(8) సదరు గనులలో రాబడు యావత్తుమైకాను మాత్రం ప్రతినెలలో 1-వ తేదీ మొదలు 5 తేదిలోపల రిసీవరువల్లగాని, వారివల్ల నియమింపబడు యేజంటువల్లగాని, పర్మిటుపొంది సరుకును తీసుకొని పోవలసినదేగాని స్వయముగా తీసుకొనిపోగూడదు.

(9) కవులు ఆఖరున Lessee గనులనుమంచిస్థితిలోపెట్టి Lessor స్వాధీనపర్చవలయును.

(10) వేస్టు కొన్నవారు సగముమొత్తము వేలము ఖాయపడినప్పుడే చెల్లించి మిగత సగము 15 రోజులలో చెల్లించవలెను.

(11) వేలమునకు సంబంధించిన ప్రతి విషయములోను రిసీవరుగారికి సర్వాధికారములు వుంచుకోబడినవి.

### — షెడూలులు —

(1) లూతరుగనిప్లాటు.
తూర్పు: దేగపూడికి పోవుకోడు
దక్షిణం, పడమర, ఉత్తరం } సాగుబడి చేను
యీ హద్దులలో షుమారు రు 3—0 ట్లు.

(2) కాల్వ గనిప్లాటు.
తూర్పు: వరవకాలువ కొంతవరకు – గడతోపుచేను కొంతవరకు
దక్షిణం: వరవకాలువ
పడమర: వరవకాలువ కొంతవరకు – తాటిమానుగనిప్లాటు కొంతవరకు
ఉత్తరం: తాటిమానుగనిప్లాటు
యీ హద్దులలోని షుమారు రు 3—50 ట్లు.

(3) బండామానుప్లాటు.
తూర్పు: సాగుబడిచేను
దక్షిణం: ప్రస్తుతము ఆర్కాటు అప్పలస్వామి కట్టుకొనియుండే కంపెనీలు
పడమర: సైదాపురంపోవు బండ్లబాట
ఉత్తరం: గజలక్ష్మి మైకాప్లాటు.
యీ హద్దులలో షుమారు రు 4—0 ట్లు.
ఇందులోనివేస్టుగుట్టతోసహా.

(4) పూరికి తూర్పు తాటితోపులోని వేస్టుగుట్ట
తూర్పు: తాటితోపు
దక్షిణం: వరవకట్ట
పడమర: గ్రామము
ఉత్తరం: తాటితోపు.
యీ హద్దులలోవుండే మైకావేస్టుగుట్ట.

కోదూరు వెంకటరమణారెడ్డి — రిసీవరు.
రాయజీవీధి — నెల్లూరు.

# వార్తాలహరి

## ఎస్టేట్లసర్వేకి సిబ్బంది

ఎస్టేట్ల రద్దుకృషిలో చాలాఎస్టేట్లు యింకా సర్వేకావలసివున్నవి. వాటినిమిత్తం 224 మంది సర్వేయర్లను, 12 మంది హెడ్ సర్వేయర్లను పెంచింది, వారికి తర్ఫీదు ఇవ్వడానికి రు 30,18,000 ఖర్చుఅయినట్లు అంచనా.

## ప్రభుత్వోద్యోగులకు హిందీ

ప్రభుత్వోద్యోగులంతా విధిగా హిందీ అభ్యసించవలె ప్రభుత్వం నిర్ణయించబోతున్నట్లు మన ప్రధాని స్టేట్ చేశారు. అప్పుడే హిందీటీచర్లంతా హుషార్ పడుతున్నారు. మెసెంజర్లు ఉద్యోగులు సహితం పుస్తక్ కొంటున్నారు. ఔరా! జాతీయ భాషాప్రభావం.

## దేవదాసకు గిట్టుబాటుగాలేదు

రష్యా రాయబారిగా పొమ్మంటే దేవదాస్ గాంధీ నిరాకరించాడట. తాను యీపదవికి అంగీకరిస్తే, ఎప్పటికి డిప్లమాటిక్ సర్వీసులో సీనియర్ హోదాలో వుంచేట్టుంటే అంగీకరిస్తానన్నాడట.

యీ పదవుకు తీసుకోవలసినవారు ఒక సంవత్సరం కాంట్రాక్టుమీద తీసుకోబడుతున్నారని, తర్వాత సమర్థతనుబట్టి పదవీకాలం పొడిగింపబడుతున్నదని నెహ్రూ చెప్పాడట. అందువల్ల ఒక సంవత్సరం పదవికి, పత్రిక వదలిపోవడం లాభదాయకంగాదని దేవదాస్ నిరాకరించ నిర్ణయించాడట.

## ప్రతినెలా హరిజనోత్సవం

పొట్టి శ్రీరాములు కృషి ఫలితంగా ప్రతినెలా 30 తేది హరిజన దినోత్సవం కాంగ్రెస్, హరిజన సంఘాల సహకారంతో జరపమని జిల్లాకలెక్టర్లను మద్రాసు ప్రభుత్వం ఆదేశించిందట.

## ఆస్థానకవి

మద్రాసు ప్రభుత్వం తెలుగుభాషకు శతావధాని శ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారిని ఆస్థానకవిగా నియమించింది. ఈపదవి 5 సంవత్సరాల కాలముంటుంది. సంవత్సరానికి వెయ్యిరూపాయలు యివ్వబడుతుంది.

---

## రైతుపంచాంగం

### — గ మ నిక —

శనికి వృష్టమున గురుడు వింధ్యదక్షిణ భారత దేశమున చోరరోగాగ్ని మారి మహారికాద్యుపద్రవ వ్యాపారార్ధ లోపములు కలుగును-

#### మార్చి

26 శని ద్వాదశి పగలు 3-0 గం॥ల వరకు
27 ఆది త్రయోదశి, పగలు 3-30 గం॥ల వరకు
28 సోమ చతుర్దశి, సా॥ 5-15 గం॥ల వరకు
29 మంగ అమావాస్య రాత్రి 8-40 గం॥ల వరకు

#### విరోధినామ సం॥రము

30 బుధ పాడ్యమి రాత్రి 9-30 గం॥ల వరకు
సం॥రాది అభ్యంగస్నానం వింటకుమహలక్షణం
అబ్దఫల శ్రవణం
31 గురు విదియ రాత్రి 12-16 గం॥ల వరకు

#### ఏప్రిల్

1 శుక్ర తదియ రాత్రి 12-16 గం॥ల వరకు.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

---

(3 వ పేజి కొరవ)

గా మహారాష్ట్ర దేశపు గ్రామవాసుల జీవితం, మహారాష్ట్రుల, ఆచార వ్యవహారములు, అచ్చొత్తినట్లు కన్పిస్తాయి- సంగీతం అన్నింటిని మించింది. అందులోనూ, సామాన్య మహారాష్ట్ర జానపద సంగీతం 'పొవాడా'- ఎక్కువగా ఉన్నది. ఈ చిత్రంలో కథ వంటటిని పాటలతో నడిపించటం విశేషం. తైలాగుప్ప పాటలు చాలా అద్భుతంగా ప్రశాన్నమునకు తప్పదు. 'ప్లాష్ ఆవుట్' లో చూపించిన రాధాకృష్ణుల నృత్యంకంటే, కూడా ఉద్యుక్తమా పల్లెజలకు నీతిబోధిస్తు సామాన్యులు చేసిన 'దండోరా' నృత్యమే బాగుంది.

ఈచిత్రంలోని పాత్రధారులను గురించి వ్రాయటం అనవసరం. ప్రతి ఒక్కరూ చాతుర్యంతో సహజంగా నటించారంటే చాలు. కాని, మహోత్రాస్ కృష్ణ (రాంజోషి) హంస (ఛాయా) లు మిక్కిలి సమర్థతతో నటించారు. రాంజోషి భార్య పోర్షన్ ఏమీలేకపోయినా, సాధుశీలయైన ఇల్లాలుకు ధర్మానికల ప్రేమగౌరవాలు తెలియ చేయటం, రెండుమూడు సీక్వెన్సులలోనే సాధ్యమైంది చూడండి. ప్రేక్షకుల్ని 'సస్పెన్స్' లో ఉంచగల ఘట్టాలున్నాయి. మద్యపు, నృత్య ఘట్టంలో మనిషిని పూర్తిగా మాపక, కాళ్లని, హస్తాభినయాన్ని, సౌర్యభాగాన్ని క్లోజప్ లో చూపించి, ఆమెను చూపలేక ఆనే ఆత్రతను ప్రేక్షకులలో కలిగించడం, ఎంత అవకాశమున్నప్పటికీ ఒక్కచోటకూడా 'వల్గారిటీ' (అసభ్యత)-స్ఫురించకుండా వుండటం విశేషం. అదే మనవాళ్ల చేతిలో పడివుంటే చూడరాని అవయవాలు చూపబడి వుండేవి!

పదకొండుచేల అడుగుల్లో 'అహ్హ్' ఎంత బాగుంది! 'అనిపించే ప్రశంసనీయమైన ఉత్తమ చిత్రం రాంజోషీ.

దీన్నిచూస్తే, చిత్రాలు పాడుగును నిర్ణయిస్తూ ప్రభుత్వంచేసిన శాసనంమీద విరుచుకపడటం సిగ్గుచేటనిపించింది.

—ఆమంచర్ల శేషగిరిరావు

---

(1 వ పేజీ కొరవ)

అయినా హోమంత్రివర్గకృషి, పర్యవసానంకూడ కలసివుంది.

## బర్మావిప్లవం

అయుధాలతో లొంగుబాటు గమ్మన్న ప్రభుత్వవిజ్ఞప్తిని విప్లవకారులు పెడచెవిని పెట్టారు. ఇచ్చినగడువు దైపోయినతర్వాత బాసిన్, యినసేన్ రంగాలలో ప్రభుత్వం విప్లవకారులపై పెద్ద ఎత్తున ముట్టడి ప్రారంభించినదట. కరెన్ల స్వాధీనమైన మాండలేను కమ్యూనిస్టులు కోరుకుంటున్నారు. ప్రభుత్వంతో పోరాడే అయిదు వర్గాలలో వైట్ బాండ్ కమ్యూనిస్టులతో రాజీపడాలని ప్రధాని థాకిన్నూ ప్రయత్నిస్తున్నాడు.

---


## యిల్లు అమ్మకం

నెల్లూరు 'రంగనాయకులపేటలోని 7-వ వార్డు, డోరు నెం 9 రు యిల్లు విక్రయించ దలచినాను. వలయువారు నాతో కలసి మాట్లాడవచ్చును.

నె. భాష్యంఅయ్యంగార్,
రంగనాయకులపేట — నెల్లూరు.



# నెల్లూరు మణిటాకీసులో 26-3-49 నుండి

## ముగ్ధులజేసే మూడవ వారము




రసవత్తరమైన కథా సంవిధానము- శ్రవణ సుభగమైన సంగీతము

నాట్యకళకు నీరాజనమెత్తించు నాట్యం

చిత్ర మాద్యంతం విచిత్రమయ సన్నివేశాలు

నేడే చూడండి.


Printer Publisher &Managing Editor N. V. RamaNiadu ZaminRyot PowPer ress 170 Thipparajuvari St., Nellore